# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# నిర్మల్

ఆదివారం 10 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 10, 2023

NIRMAL

పేజీలు : 8
PAGES


## యాసంగికి సాగునీరు



● ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు పుష్కలం ● శనగ, జొన్న, గోధుమ సాగు

మత్తడివాగు ప్రాజెక్టు

**ఆదిలాబాద్ జిల్లాలో** ఈ యేడాది యాసంగిలో ప్రాజెక్టుల కింది భూములకు సరిపడా నీరు అందనుంది. వానకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో సాత్నాల, మత్తడి ప్రాజెక్టుల్లోకి పుష్కలంగా నీరు చేరింది. వానకాలం పంటలు చివరి దశకు చేరుకోగా.. యాసంగి పంటలు వేయడానికి అన్నదాతలు సిద్ధం అవుతున్నారు. ఈ సీజన్‌లో శనగ, జొన్న, గోధుమ, ఆరుతడి పంటలు వేయనున్నారు. వారబందీ విధానంలో అధికారులు ప్రాజెక్టుల నుంచి కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయనున్నారు. *- ఆదిలాబాద్, డిసెంబర్ 9(నమస్తే తెలంగాణ)*

..2లో





అసెంబ్లీలో ఆసిఫాబాద్ శాసనసభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కోవ లక్ష్మి, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి



మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు

## దైవసాక్షిగా ప్రమాణం

**తెలంగాణ మూడో అసెంబ్లీ** శనివారం కొలువుదీరింది. ఉదయం 11 గంటలకు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొదటగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రమాణం చేయగా.. ఆ తర్వాత ఎమ్మెల్యేలు చేశారు. ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బోథ్, ఆసిఫాబాద్, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్, ఖానాపూర్ నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, ప్రేంసాగర్‌రావు, వినోద్, వివేక్, వెడ్మ బొజ్జు ఉన్నారు. శాసనసభ నియమాలకు కట్టుబడి ఉంటానని, వాటిని అనుసరిస్తూ సభ మర్యాదను, సంప్రదాయాలను పాటిస్తామని దైవ సాక్షిగా ప్రమాణం చేశారు.



బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్



ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

## అభినవ శబరిమలై.. గూడెం గుట్ట



- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొదలైన అయ్యప్ప దీక్షలు
- మార్మోగుతున్న శరణుఘోష.. అకుంఠిత దీక్షతో స్వాములు
- 41 రోజులపాటు ఊరూవాడా ఆధ్యాత్మిక వైభవం

**చలి గజగజ వణికిస్తున్నా..** చన్నీటి స్నానమే, శరణుఘోషే, కఠిక నేలపైనే నిద్రే. చెడును, వ్యసనాలను దూరం చేస్తూ 41 రోజులపాటు అకుంఠిత దీక్షతో వేసుకునే మాలే అయ్యప్ప మాలధారణ. అయ్యప్ప మాలధారణకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వందలాది ఆలయాలు ఉన్నాయి. ఇందులో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని గూడెం గుట్టలోని అయ్యప్ప ఆలయం శ్రీ అభినవ శబరిమలైగా పిలవబడుతోంది. ఈ ఆలయం నిత్యం స్వాముల శరణుఘోషతో మార్మోగుతోంది. కార్తీక మాసంలో ప్రారంభమైన దీక్షలు 41 రోజులపాటు నియమనిష్ఠలతో కొనసాగుతాయి. కార్తీక మాసం నుంచి మార్గశిర, పుష్య మాసాల వరకు స్వాములు నియమనిష్ఠలతో ఉంటారు. అయ్యప్ప దీక్షలో భక్తి, ముక్తితోసహా ఆరోగ్యం, మానసిక ప్రశాంతత వంటివి మిళితమై ఉంటాయని భక్తుల విశ్వాసం. దీంతో యేటా దీక్షలు తీసుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నాయి. *- దండేపల్లి, డిసెంబర్ 9*

.. మధ్యపేజీలో



## కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారు..

### స్వరాష్ట్రంలోనే సింగరేణికి పునర్వైభవం

.. మధ్యపేజీలో

- నష్టాలు, కష్టాలు తగ్గాయంటున్న కార్మికులు
- కారుణ్య నియామకాలు, ఇండ్లకు లోన్లు
- హామీలన్నీ నెరవేర్చిండ్రు..
- సంస్థను, కార్మిక కుటుంబాలను ఆదుకున్నది కేసీఆరే
- ఈ నెల 27న సింగరేణి ఎన్నికల నేపథ్యంలో కార్మికుల 'అసలు ముచ్చట' ఇదే..

**సమైక్య పాలనలో** సిరులతల్లి సింగరేణి నిర్లక్ష్యానికి గురైంది. పాలకుల ధోరణి కారణంగా సంస్థ నష్టాల్లోకి పోయింది. అప్పులు కట్టలేక అప్పటి కాంగ్రెస్ సర్కారు పూర్తిగా తెలంగాణ ఆస్తిగా ఉన్న సంస్థలో 49 శాతం వాటాను కేంద్రానికి అమ్మింది. ఇగ కార్మికుల భద్రతను పట్టించుకోకుండా చోద్యం చూసింది. నాటి పాలకుల తీరుతో సంస్థ నష్టాల్లోకి వెళ్లగా, స్వరాష్ట్రంలో పునర్వైభవం దిశగా సాగింది. కార్మికుల ఒక్కో హక్కును సాధిస్తూనే, సంస్థ గణనీయ లాభాల వైపు అడుగులు వేసింది. కారుణ్య నియామకాల పునరుద్ధరణ, ఇతర డిమాండ్లు నెరవేరడం కార్మికలోకంలో సంతోషం నింపింది. ఈనెల 27న గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో గత తొమ్మిదేళ్లలో సాధించిన హక్కులను గుర్తు చేసుకుంటున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, టీబీజీకేఎస్ యూనియన్ తమను, సంస్థను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నరని స్పష్టం చేస్తున్నది. *-మంచిర్యాల, డిసెంబర్9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోండి

- మహిళలకు ఆయా జిల్లాల కలెక్టర్ల పిలుపు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ప్రారంభం
- బస్సుల్లో ఫ్రీ జర్నీకి జెండా ఊపి శ్రీకారం
- కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

..8లో



జీరో చార్జీ టికెట్‌ను చూపిస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్, విద్యార్థులు, మహిళలు